విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

పేదల అభివృద్ధి కోసమే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్

విశాలాంధ్ర - వరికుంటపాడు : ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందుల పంపిణీ, వీల్ చైర్స్, వ్యాపారులకు నాలుగు చక్రాల తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, పేదలకు అన్నాక్యాంటీన్‌ద్వారా కేవలం ఐదు రూపాయలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అనారోగ్య సమ స్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయాలు అందిస్తూ కాకర్ల ట్రస్ట్ పేద ప్రజల సేవలో ముం దుందన్నారు. నియోజకవర్గంలోని పలు దేవస్థానాలకు భారీగా ఆర్థిక సహాయాలు అందించినట్లు తెలిపారు. వేసవికాలంలో మంచినీరు ,మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి పేద ప్రజల కోసం లక్షలాది రూపాయలు ట్రస్టు ఖర్చు చేసిందని తెలిపారు. తను జన్మించిన ఈ ప్రాంతానికి అందు బాటులో ఉండి ఈ ప్రాంత అభివృద్ధి కి భవిష్యత్తులో ఇండస్ట్రియల్స్ నెలకొల్పి ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునా యుడుతో మరియు నారా లోకేష్ తో ప్రత్యేకమైన అనుబంధం ఉన్నందువల్ల ఈ ప్రాంతా అభివృద్ధికి వారి ద్వారా కృషిచేసి వలసలకు మారుపేరైన ఉదయగిరి నియోజ కవర్గంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఆయన అన్నారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రజలు ఆస్వాదిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

ఓటర్ల ప్రక్రియలు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - ఉదయగిరి: ఓటరు నమోదు ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవంటూ సివిల్ సప్లై విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి .సుధాకర్ తె లిపారు. శనివారం ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డేటా ఆపరేటర్లతోతొలగించిన ఓట్లపై రి వెరిఫికేషన్ గావించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో 6069 ఓట్లు వివిధ కారణాల చేత తొలగించబడ్డాయన్నారు. అయితే అవి సక్రమంగా జరిగాయా లేవా అనేదానిపై రీ సర్వే వెరిఫికేషన్ ప్రారంభించామన్నారు. మండలాల వారీగా తొల గించబడ్డ ఓటర్ల జాబితా6-1-22 నుండి నేటి వరకు వివరాలుతెలుపుతూ ఎస్ఆర్ పురం 654. ఉదయ ‌గిరి1627. వరికుంటపాడు 189. దుత్తలూరు 373. వింజమూరు1109. కొండాపురం193. కలిగిరి 435. జలదంకి1489 ఓట్లు నియోజవర్గం మొత్తం మీద తొలగించబడ్డాయి అన్నారు. చనిపోయిన వ్యక్తికి ఓటు ఉంటే, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు నమోదయి ఉంటే, ఓటరు నివాస ప్రాంతాలలో కాకుండా ఇతర రాష్ట్రాలకు వెళితే ముందుగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. డీఎస్సీ అందించి, ఫారం సెవెన్ ప్రకారం తీసేసారా అనేదానిపై నివేదిక ఇవ్వాల ంటూ జిల్లా ఎన్నికల అధికారికోరారని పేర్కొన్నారు. తొలగించబడ్డ లిస్టు మండలాల వారిగా డేటా ఆపరేటర్ల వద్ద తీసుకొని తొలగించిన ఓట్లపై రీ సర్వే చేపడతా మన్నారు. ఇందులో ఎవరికీ ఎలాంటిఅనుమానం కలగకుండా నిష్పక్షపాతంగా చేపడతామన్నారు. ఈనెల 29వ తేదీన తుది జాబితా జిల్లా ఎన్నికల అధికారికి సమర్పిస్తామన్నారు.

మదర్ థెరీసా జయంతి సందర్భంగా పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఆకలితో ఉన్న వారి వద్దకే ఆహారాన్ని అందిస్తూ మానవ సేవే మాధవ సేవఅంటూనిరంతరం పేదవారి ఆకలిని తీర్చే దిశగాశ్రీరామసాయిబాబావెల్ఫేర్‌సొసైటీకందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్ర మం లో భాగంగా ఈ రోజు ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని చాటి చెప్పిన మానవతా మూర్తి భారతరత్న శ్రీ మదర్ థెరిస్సా జయంతిసందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుని సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు, నిరాశ్రయులకు మధ్యాహ్న భోజనం ప్యాకెట్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ శ్రీ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే దృఢ సంకల్పంతో మన దేశంలోని పేద ప్రజలకు, అభాగ్యులకు, ఎందరో రోగులకు సేవ చేసినటువంటి మహోన్నత వ్యక్తి నోబుల్ శాంతి బహుమతి గ్రహీత, భారత్ రత్న శ్రీ మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆ దయమాయి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.

మదర్ థెరిసా జయంతి సందర్బంగా రక్తదానం

విశాలాంధ్ర - కొండాపురం : కొండాపురం మండల మదర్ థెరిసా జయంతి సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక రక్తదానం చేస్తూ రెడ్‌క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్లో 48వ సారి రక్తదానం చేసారు.ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవి ప్రకాష్ రక్తదానం చేసిన నవీన్ ని అభినందించారు లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ మట్లాడుతూ మదర్ థెరిస్సా తన జీవితాంతం వృద్ధుల, వికలాంగుల, నిర్భాగ్యుల సేవకే అంకితమయ్యారు. పద్మశ్రీ, భారతరత్న లాంటి అత్యున్నత పురస్కారాలు మదర్ థెరిస్సాకు అందిం చారు .ఆ మహనీయురాలి జయంతి నాడు తను వంతు భాధ్యతగా ఈ రోజు కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేసానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి వేణుగోపాల్, ఎస్ఐఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షాజీద్, రెడ్ క్రాస్ సిబ్బంది పద్మ, శేషమ్మ, వల్లూరమ్మ పాల్గొన్నారు

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మినరసిం హస్వామి ఆలయంలో శ్రావణ మాసం కావడంతో రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించారు .శ్రీలక్ష్మీనరసింహస్వామివారికి ఆలయఅర్చకులు మాగంటి గౌరీ శంకర్,పవని రఘురా మరాజు పూలతో అలంకరణచేసి తెల్లవారు జామున వివిధ పూజలు చేశారు స్వామిని దర్శించుకు న్న భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం కార్యనిర్వాహ ణాధి కారి కె. బి.శ్రీని వాసరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కందుకూరు డీఎస్పీ రామచంద్ర గుడ్లూరు సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో వలేటివారిపాలెం ఎస్ఐ బాలు మహేంద్రనాయక్ తన సిబ్బంది తో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అన్నప్రసాదం నిర్వ హించారు.శ్రావణమాసం కావడంతో భక్తులు అధికసంఖ్యలో దేవస్థానం నకు వచ్చారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించినట్లు ఆలయకార్యనిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావు తెలిపారు.

నేడు "కాలం పై కవాతు" పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ఉన్నం వెంకటేశ్వర్లు రచించిన "కాలం పై కవాతు" పుస్తక ఆవిష్కరణ జరుగునని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బెజవాడ రవికుమార్ విచ్చేసి పుస్తకం ఆవిష్కరణ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ జన విజ్ఞాన వేదిక కార్యవర్గ సభ్యులు, జన విజ్ఞాన వేదిక సీనియర్ సభ్యులు, సాహితి, అభ్యుదయవాదులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

బిందు సేద్యం పరికరాల పంపిణీ : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రవ్యాప్తంగా విరివిగా బిందు, తుంపర్ల సేద్యం పరికరాల పంపిణీ వేగం పుంజుకుందని, రాయితీతో ఈ పరికరాలను పెద్దఎత్తున పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పొదలకూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో పొదలకూరు మండలానికి చెందిన 57 మంది రైతులకు 52.17 లక్షల విలువైన బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను 36.10 లక్షల రాయితీతో మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ జలకళ పథకం ద్వారా పెద్ద ఎత్తున బోర్లు మంజూరుచేస్తున్నామని,పొదలకూరు మం డలంలో సుమారు 1200 బోర్లు ఇప్పటికే వేసా మని, వీటికి అవసరమైన మోటార్లు, కనెక్షన్లు కూడా ఇచ్చేందుకు చర్యలు చేపట్టామ న్నారు. బోర్లకు అనుసం ధానంగా డ్రిప్ పరికరాలను సబ్సిడీపై అందజే స్తున్నట్లు చెప్పారు. రైతులకు సంపూర్ణంగా లబ్ధి చేకూరేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. అవసరమైన ప్రతి రైతుకు బోర్లు వేయనున్నట్లు చెప్పారు. డ్రిప్, స్ప్రింకర్ల పరికరాల కొనుగో లుకు సంబంధించి గత ప్రభుత్వం చెల్లిం చాల్సిన 975 కోట్లు బకాయిలను కూడా కంపెనీలకు చెల్లించి, రైతు లకు విరివిగా పరికరాలు అందజేస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డికే దక్కిందన్నారు.అన్నదాతల ప్రయోజనాలే పరమా వధిగా వారి అండగా ఉంటూ అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. తొలుత స్టాళ్లల్లో ఏర్పాటుచేసిన బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను మంత్రి పరిశీ లించి, రైతులకు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తెనాలి నిర్మలమ్మ, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,ఎంపీడీవో నగేష్ కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ : వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నగర వ్యాప్తంగా డ్రైను కాలువల్లో పూడికతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా ఆర్.టి.సి బస్టాండ్, కొత్త హాల్ సెంటర్, కనక మహల్ సెంటర్, నర్తకి సెంటర్, అర్చన సెంటర్, రంగనాయకుల పేట, రైల్వే స్టేషన్, ఆర్.డి.ఓ కార్యాలయం, సంతపేట నాలుగు కాళ్ల మండపం తదితర ప్రాంతాలను శనివారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్ర మంలో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

పద్య పోటీలు

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: తెలుగు భాషా దినోత్సవం సంద ర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమి కోన్నత పాఠశాలలో శనివారం తెలుగు ఉపాధ్యాయులు దేవర కొండ వేణు ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్య పోటీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాషను ప్రతి ఒక్కరూ మాట్లాడాలని, చదవాలని, రాయాలని, తర్వాత తరాలకు అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గిడిగు తెలుగు భాషా పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలుగు తరగని సంపదని, సాహితీ జ్వాల ఆరకుండా భావితరాలకు అందరం కలిసి అందివ్వాలన్నారు. వేమన, సుమతి శతక పద్యాలు, శ్రీ శ్రీ, జాషువా రచనలు పిల్లలకు చిన్ననాటి నుండి నేర్పటం వలన వ్యక్తి త్వ వికాసం, సమానత్వం, వేగంగా చదవడం అలవడతాయన్నారు. పద్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి. వేదవతి, నిర్మల ,మున్వర్ అహ్మద్, విజయకుమారి,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డిటి కాలనీలో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 24వ డివిజను ఆర్.డి.టి కాలనీలో కమిషనర్ వికాస్ మర్మ త్ శనివారం పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. కాలనీ రాకపోకలకు అవసరమైన రోడ్డు నిర్మాణం, విద్యుత్ దీపాలు, డ్రైను కాలువలను త్వరి తగతిన ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా కాలనీ ప్రజలకు అవసరమైన ఆధార్, రేషన్, ఓటరు ధ్రువీకరణ పత్రాలను అందిం చేందుకు స్థానికంగా ప్రత్యేక ఆధార్ నమోదు కేం ద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపినాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీలో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" అనే కార్యక్రమంలో కావలి నియోజకవర్గతెలుగుదేశంపార్టీఇంచార్జ్‌మాలేపాటిసుబ్బానాయుడు పాల్గొన్నారు.

అసమానతలను వివక్షతను ఎదిరించి పోరాడితేనే గద్దర్‌కు నిజమైన నివాళి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ప్రజా వాగ్గేయ కారుడు గద్దరన్న సంస్మరణ సభ శని వారం అంబేద్కర్ విగ్రహ కూడలిలో జరిగింది ఈకార్యక్రమంలో ముందుగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అరుణోదయ కళాకా రులు , ప్రజానాట్యమండలి కళాకారులు బహుజన కళాకారులు ఆటా పాటలతో నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో విమలక్క ఏపూరి సోమన్న గండవరపు శేషయ్య కోడూరినాంచార్లు గానాలాపన చేసారు. బి.వెంకటేశ్వర్లు పాలేటి కోటేశ్వరరావు ముప్పవరపు కిషోర్ పేరం సత్యం రావినూతలమోహన్ డి.మాధవరావుపొనుగోటిప్రభాకర్ బూసి సురేష్ షేక్ గౌస్ పాల్గొన్నారు

మదర్ థెరీసాకు నివాళులు అర్పించిన వశిష్ట విద్యార్థులు



విశాలాంధ్ర - కావలి: మదర్ థెరీసా జయంతి సందర్భంగా పట్టణంలోని వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం స్థానిక ఏరియా వైద్యశాల లోని మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోట సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా అని కొనియాడారు. విద్యార్థులు సేవా దృక్పదాన్ని అలవరచుకోవాలని, మదర్ థెరీసా ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మొహమ్మద్ అల్తాఫ్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉప్పాల రామమూర్తి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంతి వీఆర్వో మృతి

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవర ణలో విశ్రాంత విఆర్ఓ తిరుపతి అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామునమృతి చెందాడు.ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబీకులు దగ్గర లేకపోవడంతో తాసిల్దార్ కార్యాలయంకి వచ్చేవారికి అర్జీలు రాస్తూ జీవిస్తున్నాడు. ఆరోగ్యం సహకరించకపోయినా రోజులాగే కార్యాలయానికి వచ్చారు. అందరూ చూస్తుండగానే ప్రాణం విడిచాడు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ జగదీష్ బాబు సంఘటన స్థలా నికి చేరుకొని మృతుడికి నివాళులు అర్పించారు. సమీప బంధు వులు వచ్చి మృదేహాన్ని తీసుకువెళ్లారు. కుటుంబీకులు ఎవరు రాకపోవడంతో బంధువుల సహకారంతో భూస్థాపితం చేస్తామని తెలిపారు.

మదర్ థెరీసా జయంతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో నోబెల్ శాంతి బహుమతి మరియు భారతరత్న అందుకున్న మదర్ థెరీసా 113వ జయంతి ఘనంగానిర్వహించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు యం.భాస్కర్‌రావ మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి కొల్‌కత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా. తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి, కష్టాల్లో ఉన్న వారికి వెతికి మరీ సాయం అందించి వారికి అమ్మగా మారింది. మంచితనం, మానవత్వం, దయా గుణంసహా యంతోత్వం అనేవి ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలి. ప్రపంచం అంతా అమ్మా అని పిలిపించుకున్న అంతటి మహోన్నత గల వ్యక్తి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. 1979లో ఆమె సేవలకు గుర్తింపుగానోబెల్ శాంతి బహుమతి లభించింది. 1980లోభారతరత్న పురస్కారం ఆమెనువరిం చిందిఅని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులుహరీష్ విద్యార్థులు పాల్గొన్నారు

నేడు సామాజిక సద్భావన సమావేశం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సామాజిక సద్భావన సమావేశాన్ని నేడు స్థానిక టీవీఎస్ సదన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు, రాష్ట్రీయ స్వయం సేవక సంగ్ నగర చాలక్ సివి. సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా తమ సంగ్ రాష్ట్ర కార్యకారిని సభ్యు లు తులసి సూర్యప్రకాష్ రావు విచ్చేయనున్నట్లు తెలిపారు. హిందూ సమాజం శక్తివంతం, ధర్మం తదితర అంశాల పై ఆయన చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి హిందూ బంధువులు విచ్చేసి సమావేశంలో పాల్గొని అభిప్రాయాలను తెలపాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వరుస చోరీలలో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక పట్టణంలో ఇటీవల వరుస చోర ఘటనలకు పాల్పడ్డ ఓ వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనరెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన చోరీలు ఘటనలో పలు వురును అదుపులోకి తీసుకొని విచారించారు. వరుస చోరీలో ముద్దాయి ఉదయగిరి దిలార్ బావి వీధికి చెందిన మహమ్మద్ ఖాజా మహమ్మద్ నేరం ఒప్పుకోవడంతో యువకుడిని అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు.

30వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 30వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక నేతలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో మృతిచెందిన రిపోర్టర్‌కు నివాళ్లు అర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - రాపూరు:రాపూరులోని సీనియర్ జర్నలిస్టు ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ కూరుకు అనంద (56)శుక్రవారం రాత్రి గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందినందున శనివారం వేంక టగిరి నియేజకవర్గ తెలుగు దేశం మాజీ ఎంఎల్ఏ,ఇంచార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆనంద్ పార్థివదేహానికి పూలమాల వే సి, వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి, ప్రగాఢ సాను భూతి తెలియజేసారు.వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షు లు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యని ర్వాహక కార్యదర్శి పచ్చిగర్ల రత్నం, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్య క్షులు షేక్ ము క్తార్, మండల యువత అధ్యక్షులు భాస్కర్, మండల మహిళ అధ్యక్షురాలు రమణమ్మ, నియోజ కవర్గ యువత ఉపాధ్యక్షులు అహ్మద్, మండల పట్టణ ఉపాధ్యాక్షులు డాక్టర్ వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

గుండె పోటుతో మృతిచెందిన జర్నలిస్టు కూరాకు ఆనంద్

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండల సీనియర్ జర్నలిస్టు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సహృదయుడు, అందరితో స్నేహ భావంతో వుండే కూరకు ఆనంద్ ఆకస్మిక మరణం దిగ్భ్రాంతి నికలిగించింది .శుక్రవారం రాత్రి 12 గంటల కు గుండె పోటు రావడంతో రాపూరు హాస్పిటల్ తీసుకోని పోయే మధ్యలోనే మృతి చెందడం జరిగింది. శనివారం సాయంత్రం దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది.

పాఠశాలలో పలకలు నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మండలము దామరమడుగు పల్లిపాలెంలోనే మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠ శాల నందు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పలకలు నోట్ బుక్స్‌లు పెన్నాలు, పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమము జరిగినది ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం.దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో చదివే వారు నిరుపేదలు కాబట్టి వారికి సహాయం చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు పేద పిల్లలు చదువుకొనుటకు మంచి వకాశాలు ఉన్నాయి తల్లిదండ్రులు కూడా తప్పనిసరిగా మీ బిడ్డలను ప్రతి రోజు బడికి పంపించి వాడు భవిష్యత్తుకు కృషి చేయాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడు యస్దాని భాష మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహాయం చేసిన షేక్ మౌలాలికి సంధాని గారికి మా సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి.రాజేష్ ప్రధాన ఉపాధ్యాయులు పి రమణ రెడ్డి ఉపాధ్యాయురాలు కే పద్మ పాల్గొన్నారు

రిపోర్టర్ ఆనంద్‌కు నివాళులర్పించిన ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండల స్థానికులు సీనియర్ జర్నలిస్టు ఆంధ్రజ్యోతి రిపో ర్టర్ గుండె పోటుతో శుక్రవారం రాత్రి ఆకస్మి కంగా మృతి చెందడంతో శనివారం ఎపియుడబ్ల్యూజె రాష్ట్రనాయకులు ఏ.జ యప్రకాష్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వల్లూరు వేంకటేశ్వర్లు యుని యన్ నాయకులు,తదితరులుఆనంద్‌పార్థివదేహానికిపూలమాలవేసినివాళులర్పించారు.

సెప్టెంబర్ 9వ తేదీన లోక్ అదాలత్

విశాలాంధ్ర - ఉదయగిరి: సెప్టెంబర్ 9 తేదీన లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ %ఉ% జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ జే అంజయ్య తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. గిరిబాబు, ఉదయగిరి, సీతారాంపురం,వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు, వింజమూర్ ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షణికావేశంలో జరిగిన కేసులను లోకాదాలత్ ద్వారా రాజి పడే కేసులో ఉంటే ఇరువర్గాల సమ్మతితో పరిష్కారం చేసుకోవచ్చని న్యాయాధికారి తెలియజేశారు.

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్
2/3, రాజా బిల్డింగ్, ఎస్.ఆర్ రోడ్, బెంగళూరు-560 002
Ubin0555991@unionbankofindia.bank
సంప్రదించు నెం: 8369255990

స్థిర ఆస్తి విక్రయానికి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా.. ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు ఈ కింద పేర్కొన్నట్లుగా బకాయిలను తిరిగి రాబట్టేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) ద్వారా లాంఛనంగా స్వాధీనంలోకి తీసుకున్నదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/చార్జి చేసినటువంటి ఈ కింద వివరించిన స్థిర ఆస్తిని ఈ కింద పేర్కొన్న తేదీన "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటే అది" ప్రాతిపదికపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు డిపాజిట్ చేయాల్సిన ధరావత్తు సొమ్ము ఈ కింద తెలపబడినది:

హామీగాపెట్టిన రుణదాత పేరు మరియు చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసెట్ రికవరీ బ్రాంచ్,#2/3, రాజాబిల్డింగ్, ఎస్ఆర్ రోడ్, బెంగళూరు-560002.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:
రుణగ్రహీతలు: ఎం/ఎస్ ధ్రువ్ లైఫ్ సైన్సెస్ ప్రై.లి. లిమిటెడ్ 695 1వ అంతస్తు, 9వ మెయిన్, ఇందిరానగర్ 1వ స్టేజ్, బెంగళూరు-560038,కర్ణాటక. శ్రీ శ్రీవర్ధన్ రెడ్డి వానిపెంట (హామీదారు), తండ్రి నరసారెడ్డి, ఫ్లాట్ నెం.15, ఫేజ్ 3, రోడ్ నెం. 71 జూబ్లీ హిల్స్, హైదరాబాద్ 500033. శ్రీ హర్షవర్ధన్ రెడ్డి వానిపెంట (హామీదారు) తండ్రి నరసా రెడ్డి, ఫ్లాట్ నం. 501 4వ అంతస్తు, స్పాడిక్స్ అపార్ట్‌మెంట్, ఆస్తి నం. 39, రాయల్ ఆర్కిడ్ హోటల్ రోడ్, మునియెల్లప్ప గార్డెన్, కోడిహల్లి ఆఫ్ ఎయిర్‌పోర్ట్ రోడ్, బెంగళూరు-560 008, శ్రీ శ్రీనివాస్ పెన్మెత్స (హామీదారు) తండ్రి విశ్వనాథ రాజు, ఇంటి నం. 2/3 /సిసి/32, అపర్ణ కౌంటీ, మాతృశ్రీనగర్ వెనుక, మియాపూర్, హైదరాబాద్ 500049.

బకాయి మొత్తం: 31/7/2023 నాటికి రూ.9,04,86,325.20 (తొమ్మిది కోట్ల నాలుగు లక్షల ఎనభైఆరువేల మూడువందల ఇరవై ఐదు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) మరియు భవిష్యత్తు వడ్డీ/వ్యయం/దానిపై ఖర్చులు.
అమ్మకానికి పెట్టిన హామీగా ఉంచిన స్థిర ఆస్తుల వివరాలు: శ్రీ హర్షవర్ధన్ రెడ్డి వానిపెంట (హామీదారు)కు చెందిన ఆస్తి.
ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, పద్మావతి గ్రీన్ సిటీ దగ్గర, బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, ఎన్‌హెచ్-5 యొక్క తూర్పు పక్క, ఎంపీ హరిజనవాడ ఏరియా దగ్గర, సర్వే నం.784-బి, పి.ఆర్. నం.59/70, ప్లాట్ నం.22&21, డి.నం.16-111-1670 దగ్గర ఉన్న 4145.00 చదరపు అడుగుల నివాసిత ఖాళీ స్థలం మొత్తంగా. హద్దులు: తూర్పు: ఎస్.నం.784/బి-భాగం & 784/ఏ1, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.21 యొక్క మిగిలిన స్థలం, దక్షిణం: కావల లక్ష్మయ్య భూమి.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 12.09.2023 ఉ.11.00 గం. నుండి సా. 4.00 గంటల మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
ఇ-వేలం వెబ్‌సైట్-www.mstcecommerce.com
ఇఎండి సమర్పించడానికి చివరి తేదీ: బిడ్డర్లు ఇక్కడ పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు వారి ఎంఎస్‌టిసి గ్లోబల్ వాలెట్‌లో ఇఎండి మొత్తం కంటే తక్కువ కాకుండా తగినంతగా ఉంచాలి
ఇ-వేలం ప్రారంభ రిజర్వ్ ధర: రూ. 51,38,000
(యాభై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) డిపాజిట్ చేయవలసిన ధరావత్తు సొమ్ము మొత్తం: రూ. 5,13,800
(ఐదు లక్షల పదమూడు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)

విక్రయం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి ఇక్కడ పేర్కొన్న లింక్ లో చూడగలరు.
(1) https://www.ibapi.in (2) www.unionbankofindia.co.in
ఉద్దేశిత కొనుగోలుదారు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp ద్వారా నమోదు చేసుకోవలెను.
ఆన్‌లైన్ ఇ-వేలం నిర్వహించు వెబ్‌సైట్: sarfaesi@unionbankofindia.com
ఇ-వేలానికి సంబంధించిన విచారణల కొరకు సంప్రదించు మొబైల్ నం: 8369255990

తేదీ : 25-08-2023, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : బెంగళూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇసుక అక్రమ రవాణా గురించి మాట్లాడితే కేసులా : జనసేన

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : ఇంత దోపిడీ చేస్తుంటే మీ పార్టీ ఏందీ బందిపోటు పార్టీయానువ్వు దొంగ మా ఎమ్మెల్యే వామినగల్లు ఇసుక అక్రమ తవ్వకాలు,రవాణాను అరికట్టండి అంటూ జనసేన పార్టీ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు సుదీర్ బద్దిపూడి ఆధ్వర్యంలో బుచ్చి ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియా మిత్రు లతో మాట్లాడుతూ. ప్రసన్నా బాగుండా బానే ఉంటావులే నీకేంలే గానే. ఒకపక్క ఇసుక తవ్వకాలు,మరో పక్క గ్రావెల్ తవ్వకాలు,ఇంకో పక్క భూక బ్జాలు బానే ఉందిలే దోపిడీ సరే గాని నిద్ర లేచా.. మత్తు వదిలిందాపేదల ఇల్లు తగలడి పోయి ఏడుస్తుంటే నాలుగు రోజుల తర్వాత గుర్తొచ్చారా.అగ్ని ప్రమాదం జరిగితే తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఎమ్మార్వో అందించాలని విషయం గుర్తుందా...? లేక ప్రభుత్వ ఖజానా మొత్తం మీరు కాళీ చేసేసారా.ఒక్కో రీచ్ లో రోజుకి సమారు 10 లక్షలు రూపాయలు ఇసుక దోచి బందిపోట్లుగా మారిన మీరు పదివేల రూపాయలు ఇచ్చేది పది ప్రవచనాలు చెప్పేస్తే సరిపోద్దా.మొన్న ఏదో అన్నావబ్బా... నెల్లూరు నుంచి ఎవరో వచ్చారని... అన్నట్టు మీ నాన్న ఏడనుంచి వచ్చాడో మరచిపోయావా... వెంకటగిరి మీది కోవూరు నియోజకవర్గం వచ్చి రాజకీయంగా స్థిరపడిపోయినావ్ అంతే.బానే చదువుకున్నావు కదా.. నువ్వు పేపర్ లో ఫోటో ఒక్కటే. .చూస్తే ఎలా..దాని కింద మేటర్ చదవట్ల మేము ఫోటో వేసిన ప్రతిసారి నీవైఫల్యాలు, దోపిడీ, దురాక్రమణలు ,దౌర్జన్యాల గురించి మాట్లాడినా అబ్బా..సూస్కోబల్లే.పేపర్‌లో వేసిన దేనికి కూడా మన దగ్గర సమాధానం కూడా లేదు అది కూడా గుర్తుంచుకోండి.ఇంకా ఏదో అన్నావ్ అబ్బా మమ్మల్ని అడిగితే ఇల్లు,స్థలాలు ఇస్తారా.మీ సొంత సంపాదన నుంచి మీ ఆస్తులు అమ్మి ఏమైనా ఇస్తున్నారా... ప్రభుత్వ రాబడి నుంచి,ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన ఋణాల నుంచి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల నుంచి ఇచ్చి కదా మీరు ఇల్లు,సంక్షేమ పథకాలు ఇచ్చేది.దోపిడీ గురించి ప్రశ్నించినోలంతా పిచ్చోళ్ళు దోచేవాళ్ళు దొరలా.ఇసుక అక్రమ రవాణా గురించి ప్రశ్నిస్తే జనసేన పార్టీ నాయకుల మీద కేసులు పెట్టడం అన్యాయం,దీన్ని ఖచ్చితంగా నిలదీస్తాం పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి అధికారుల వారు బాధ్యతలు తెలుసుకునేంతవరకు కూడా పోరాడుదాం. కోవూరు ఎమ్మెల్యే అనుచరుడు మీడియా గ్రూపుల్ని వ్యక్తిగ తంగా వాడుతున్నారని పవన్ కళ్యాణ్ గారి మీద మా నాయకుల పై కామెంట్ చేయడం వలన పెద్ద ప్రయోజనం ఉండదు.ప్రజా సమస్యల గురించి మీరు చేసిన వాటి గురించి, చేయాల్సిన వాటి గురించి ఆలోచిస్తే మంచిది.అతను మాట్లాడుతూ ఆయన ప్రసన్నకుమార్ రెడ్డి గారు రాజకీయాలు స్టార్ట్ చేసినప్పుడు మేము చెడ్డీలు కూడా వేసుకోలేదు అన్నారు నిజమే కానీ మేము రాజకీయాలు స్టార్ట్ చేసిన తర్వాత అక్రమార్జన నిలదీయటం వలన మీ మీ నాయకుల చేత డైపర్లు వేయించామని గుర్తు చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి విక్రమ్‌రెడ్డి కృషి ప్రశంసనీయం: వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆత్మకూరు శాసనసభ్యుడిగా ఒకటిన్నర సంవత్సర కాలంలోనే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్ని విషయాలపై పూర్తి అవగాహన తెచ్చుకుని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ సమస్యల పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని, ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అన్ని సచివాలయాల్లో ముగిసిన సందర్భంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఏర్పాటు చేసిన ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగాహా జరయ్యారు. ఎంపీ వేమిరెడ్డిప్రభాకరెడ్డిని ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వంముగిసిన సందర్భంగాఆత్మకూరు శాసనస భ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మున్సిపల్ పరిధిలో చేపట్టిన పనుల వివరాలు, సమస్యలపై తీసుకున్న చర్యలు,అభివృద్ధి పనుల విషయమై వివరించారు. అనం తరం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అందరూ శాసనసభ్యులు అమలు చేయాలని సంకల్పించిన సందర్భంలో చాలా మంది శాసనసభ్యులు ఇలాంటి కార్యక్రమాలు గతంలో చేయలేదని అన్నారని, కానీ ఇప్పుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పర్యటిస్తున్న ఎమ్మెల్యేలు నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల సర్వతోముఖాభివృద్ధి కోసం ఆయా శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు అందరూ అధికారులతో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ, అభివృద్ధి పనులు చేస్తున్నారని, నూటికి 80 శాతం మంది వరకు ప్రజలకు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేను అడిగే అవకాశం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కల్పించిందని అన్నారు. ఉన్నత విద్యావంతుడైన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఉన్నతంగా ఆలోచిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అటు ప్రజలు, ఇటు అధికారుల మన్ననలు సైతం పొందుతున్నారని, ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ఒక క్రమపద్ధతిలో పరిష్కరించేలా అధికారులకు సూచిస్తూ అదే విధంగా తెలిపిన సమస్యపై ప్రజలకు సమాధానాలు పంపుతూ ఎమ్మెల్యే విక్రమ్ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. ఐఐటీ చదివిన విక్రమ్ రెడ్డి లాంటి శాసనసభ్యుడు ఆత్మకూరు ప్రజలకు దొరకడం అదృష్టమని, అతని సారథ్యంలో ఆత్మ కూరు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, వ్యాపారవేత్తగా ఉన్న వ్యక్తి అన్ని వదిలి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో వచ్చారని, ప్రతి ఒక్కరూ అతనికి తోడుగా నిలిచి రానున్నఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు.

ఎంపీగా ఆశీర్వదించండి : ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డికి తోడుగా నిలిచి ఓటేస్తే తనకు వేసినట్లేనని, నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని రాజ్యసభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి గురించి ఆలోచిస్తున్న జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కోరిన విధంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో తాగునీటి పథకం అభివృద్ధి కోసం రూ.42 లక్షల నిధులు అందచేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి రజిని "గడప గడపకు మన ప్రభుత్వం"లో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: రాజకీయాల్లో యాదృచ్ఛికంగా జరిగే సందర్భాలు రాజకీయ నాయకులకు తీపి గురుతులుగా ఉండిపోతాయి. అలాంటిదే నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి జరిగింది. కావలి నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యసేవలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విడదల రజని ని కలిసి చర్చించాలని భావించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే లు "గడప గడపకు మన ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని పూర్తి చేసే పనిలో తలమునకలై ఉన్నారు. కాగా మంత్రి రజిని పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఎమ్మెల్యే కావడంతో, ఆమె తన నియోజకవర్గంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో బిజీగా ఉన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన పట్టుదలను ఆచరణ పెట్టే ప్రతయత్నాలకు ఇవేవీ అడ్డుగా భావించకుండా మంత్రిని కలిసి మాట్లాడాలని నిర్ణయించుకున్నారు. దీంతో చిలకలూరిపేట నియోజకవర్గంలోని గణపవరం గ్రామంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో ఉన్న మంత్రిని ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కలిశారు. తానెక్కడో కుగ్రామంలో ఉన్నప్పటికీ, తను ఉన్న గ్రామానికి వచ్చిన కావలి ఎమ్మెల్యే శ్రద్ధను గుర్తించి మంత్రి రజిని ఆశ్చర్య పోయారు. అనంతరం కావలి పట్టణంతో పాటు, కావలి నియోజకవర్గంలోని ఇతర చోట్ల ప్రభుత్వ వైద్య సేవలు మెరుగు పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి మంత్రి తో ఎమ్మెల్యే చర్చించారు. ఎమ్మెల్యే చెప్పిన అన్నీ అంశాలను శ్రద్ధగా ఆలకించిన మంత్ర "అట్లాగే అన్నా... అన్నీ చేద్దాం.." అని చెప్పారు. అనంతరం తనతో పాటు మా ప్రజల వద్దకు రావాలని మంత్రి విడదల రజని కోరడంతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా సంతోషంగా వెళ్లారు. అలా చిలకలూరిపేట నియోజ కవర్గంలో మంత్రి విడదల రజనీ తో కలిసి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రాజకీయ జీవితంలో మధుర జ్ఞాపకంగా ఈ సందర్భం ఉండిపోనుంది.

పరిహారంపై వేమిరెడ్డిని కలిసిన రైతులు

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: ఈ రోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు లోని ఆయననివాసంలో నెల్లూరు రూరల్ నియోజక ర్గంకొమ్మరపూడి గ్రామా నికిచెందినపలువురు పేద రైతులుకలిశారు. ఈసందర్భంగా భూసే కరణ పరిహారంబకాయిపై వినతి పత్రం ఇచ్చారుకొందరురైతులకు పరి హారం వచ్చిందని, మరొకొందరి రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తెచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి తమకు పరిహా రం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వంతో చర్చించి త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పారు.

బాల్యవివాహాలనిరోధంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలంలో నిముంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాల్యవివాహాల నిరోదంపై విద్యా ర్థులకుఅవగాహన కార్య క్రమం నిర్వహించడంజరిగింది కావలి ఐసిడి ఎస్ ప్రాజెక్టు అధికారిని సౌజన్య హాజరైన బాలికలను ఉద్దేశించి మాట్లా డుతూ చిన్నవయసులో వివా హాలు చేసుకున్నం దువల నకలిగే అనర్థాలు, దుష్పరి ణామాల పైప్రతి ఆడపిల్లకు అవగాహన ఉండాలన్నారు. పై కార్యక్రమంలోసూపర్వైజర్ కోటేశ్వరి మహిళా సంరక్షణకార్యదర్శిసుజాతపాఠశాల ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు

మదర్ థెరిస్సాకు ఘనంగా నివాళులు



విశాలాంధ్ర - కావలి: గుండెమ డుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ నందు శనివారం విశ్వమాత మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమం స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, స్వచ్ఛ ంద సంస్థల నిర్వాహకులు మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ వినోద్ బాబు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంస్థల నిర్వాహ కులు మొఘల్ సలీం బేగ్, మాలకొం దారెడ్డి, రాయపాటిదిలీప్‌కుమార్, షేక్‌ఖాదర్‌బి,ప్రసాద రావు, మహమ్మద్ అలీం, దామ మధు సూధ నరావు, సురేంద్ర, మహమ్మద్ రఫీ, బ్రహ్మయ్య,రమేష్, వంటేరుమస్తాన య్య,రామచంద్రయ్యపాల్గొన్నారు.

లారీలను ఆపుతున్న మహిళలు అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోట సాయి రామ్ దాభా సమీపములో 16వ జాతీయరహదారి వద్ద 5 మంది ఆడ వాళ్ళు, వచ్చి పోవు లారీలను అపుతుండగా కావలి రూరల్ ఎస్సై సుమన్ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారిని కోర్టు నందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రూరల్ మండలంలో ఎక్కడైనా పేకాట, గంజాయి వివరాలు తెలిసినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్నా తెలపాలని ఆయన కోరారు.

శ్రీ కోదండరామస్వామిదేవస్థాన పునరుద్దరణ శిలాపలకఆవిష్కరణ

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలుమేజరు పంచాయితీ రాజావీధిలోని శ్రీకోదండరామస్వామి దేవస్థానాన్ని శనివారంకొండ బిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామిదేవస్తానం ఆలయ ప్రధాన ఆర్చకుల ఆధ్వర్యంలో దర్మకర్తల మండలిచైర్మన్.శ్రీరామ్ మాల్యాద్రి చేతులమీదుగా ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ఇ ఓ రాధాకృష్ణ, విశ్రాంత ఇంజనీర్ గోపికృష్ణ,ఈనాడు విలేఖరి వెంకటేశ్వర్లు, సహ విలేఖర్లు, స్థానిక మహిళాభక్తులు, స్థానికప్రజలు పాల్గొనిపూజా నైవేద్య, హారతి అనంతరంతీర్థప్రసాదాలు స్వీకరించారు ..ఆల య పునరుద్దరణకుఆర్ధిక సహాయ సహకా రాలు అందిచ్చిన అమర బచ్చుచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ కృష్ణకుమార్‌కికార్య క్రమంలో పాల్గొన్నవారందరూ ధన్యవాదములు తెలిపారు.

వైభవంగాపెనుశిలలక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణం ఊంజల్ సేవలో స్వామి వార్లు

విశాలాంధ్ర - రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భంగా శ్రీవార్లకు ఉదయం గం.4.00 అభిషే కం,గం.10.30. కి కళ్యాణోత్సవం,మరియు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీ పాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించ డమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుం డా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీటి సరఫరా,అన్నదానం మొ దలగు కార్యక్ర మాలలో సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వాహణాధికారి గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించడమై నది.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం.11,48,729రూపాయలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించు కొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులుఅధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు.దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు ఈ రోజు భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం.11,48,729రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయకార్యనిర్వాహనాదికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 7,550 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 29,880రూ, తలనీలాలద్వారా రూ61,000 రూ,వాహన పూజలద్వారా 6,180రూ,ప్రత్యేక దర్శనం ద్వారా 3,73,400రూపాయలు, స్థల పురాణం ద్వారా 820రూ, రూము అద్దెలు ద్వారా 34,960రూ,కవర్లు ద్వారా 11,400రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా 2,47,300రూపాయలు ,అన్న ప్రసాదముద్వారా 3,48,589 రూపాయలు,ఇతర విరాళాలు 12,650 రూపాయలు, వివాహముల ద్వారా 15,000మొత్తం11,48 ,729రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

మదర్ థెరిసా జయంతి సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర - కావలి: మదర్ థెరిసా జయంతి సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండాపురం మండల రెడ్‌క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్లో 48వ సారి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవి ప్రకాష్ రక్తదానం చేసిన నవీన్‌ని అభినందించారు. లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థా పక అధ్యక్షులు తాటికొండ నవీన్ మట్లాడుతూ మదర్ థెరిస్సా తన జీవితాంతం వృద్ధుల, వికలాంగుల, నిర్భాగ్యుల సేవకే అంకితమయ్యార న్నారు. పద్మశ్రీ,, భారతరత్న లాంటి అత్యున్నత పురస్కారాలు మదర్ థెరిస్సాకు అందించారన్నారు. ఆ మహనీయురాలి జయంతి నాడు నా వంతు బాధ్యతగా ఈ రోజు కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేసానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి వేణుగోపాల్, ఎస్ఐఎ స్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షాజీద్, రెడ్ క్రాస్ సిబ్బంది పద్మ, శేషమ్మ, వల్లూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పాఠశాలకు కుక్కర్ వితరణ

విశాలాంధ్ర - కావలి: హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీ పాఠశాలకు 10 లీటర్ల రైస్ కుక్కర్ ను హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా అందించారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ కావలి 108 లో పైలెట్ గా విధులు నిర్వహిస్తున్న షెక్షావలి పుట్టినరోజు ను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు. గత 17 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూనే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షులు విజయ్ దేవరకొండ, సంస్థ సలహాదారు చేవూరు ప్రభయ్య, సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి, వాలంటీర్ కాగోళ్ళు రాందుర్గా, సభ్యులు నేలపాటి మాధవ, మారుబోయిన నాగరాజు, అంగన్వాడీటీచర్‌తలపలకళావతి,ఆయాదేవరపల్లిపద్మజ,విద్యార్థులుపాల్గొన్నారు.

అల్లు అర్జున్‌కు అవార్డు రావడం సంతోషదాయకం

విశాలాంధ్ర - కావలి: అల్లుఅర్జున్‌కు జాతీయ అవార్డు రావడం సంతోషదాయకమని కావలి పట్టణ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు కూరపాటి నాగేంద్ర తెలిపారు. శుక్రవారం రాత్రి అల్లు అర్జున్ అభిమా నులు, మెగా అభిమానుల మానస థియేటర్ నందు సంబరాలు నిర్వహిం చారు. సీనియర్ న్యాయవాది, మెగా అభిమాని చింతాల వెంకట్రావు గౌరవ అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి మాట్లాడుతూ 69 సంవత్సరాల సినీ చరిత్రలో తెలుగువాడు అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు ప్రకటించడం హర్షనీయమన్నారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ మా అభిమాన నటుడికి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు బహూకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 8 సంవత్సరాలుగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతున్నానని, నేడు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదని తెలిపారు. పుష్ప చిత్రంలో అల్లు అర్జున్ పుష్పరాజ్ పాత్రలో నటించిన విధానం అప్పట్లోనే సంచలనాలు సృష్టిం చిందని, అల్లుఅర్జున్ పాత్రను అనుకరిస్తూ సోషల్ మాధ్యమాల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుందని అన్నారు. పుష్ప సినిమా చేయడం నిజంగా ఒక ప్రయోగాత్మకమని, మా స్టైలిష్ స్టార్‌ని పుష్పరాజ్ పాత్రలో సినీ ప్రేక్షకులు ఆదరించడం వలనే నేడు అల్లు అర్జున్ కు జాతీయస్థాయి అవా ర్డు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ టౌన్ వైడ్ ఫ్యాన్స్ సెక్రటరీ గంగనపల్లి కుమార్, ట్రెజరర్ మనోహర్, చిరంజీవి యువత అధ్యక్షుడు చేగు నారాయణ, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆళా శ్రీనాథ్, రిషికేష్, సాయి, మురళి, సుమంత్ పాల్గొన్నారు.

ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామానికి చెందిన కాట్రగడ్డ సుబ్బారావు కు ట్రైసైకిల్ అందజేసిన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, గొత్తుల జనార్ధన్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించండి

- ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన అంగన్వాడి వర్కర్లు

విశాలాంధ్ర - కావలి: అంగన్వాడీ సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని కోరారు. శనివారం ఎమ్మెల్యే నివాసానికి వారు చేరుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు అనేకసార్లు పెంచారని, కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మా వేతనాలు పెంచలేదని అన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని మన ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, తెలంగాణలో వర్కర్లకు రూ.13, 650, హెల్పర్, మినీ వర్కర్లకు రూ.7,800 వేతనం ఇస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని తెలిపారు. అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీ వర్కర్లకు ఇవ్వడం లేదని, అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు అంగన్వాడీలు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రతి నెల 5వ తేదీనే జీతాలు బిల్లులు ఇవ్వాలని 2017 నుండి డీఏ బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని, రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించి వేత నంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని, 300 జనాభా దాటిన అంగన్వాడీ మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, పిల్లలకి యూనిఫామ్, అమ్మఒడి అమలు చేయాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్లో ఉన్న టీఏ బిల్లులను వెంటనే చెల్లించాలని, 2022లో పరీక్ష రాసి పెండింగ్లో ఉన్న గ్రేడ్ - 2 సూపర్వైజర్ల పోస్టుల్లో మిగిలిన 164 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు విజయ లత, రమాదేవి, సుశీల, శివలీల, కామేశ్వరి, జ్యోతి, దీనకుమారి, తదితరులు పాల్గొన్నారు.

భోజనశాల భవనాన్ని ప్రారంభించడం హర్షినీయం: వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు శ్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా వైద్యశాలలో శ్రీ సాంబశివ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసిన భోజనశాల భవనాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే శ్రీ మేకపాటివిక్రమ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలు, రోగులకు భవనంలో ఏర్పాటు చేసి న భోజన వసతులను వారు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ శ్రీ వేమి ఎరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ఆకలి అయిన వారికే అన్నం విలువ తెలుస్తుందని, అలాంటివారిలో సాం బశివ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి ఒకరని అన్నారు. సొంత ఊరికి ఏదైనా చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు, వారి సహాయకులకు ఉచిత భోజన వసతికి శాశ్వతభవనంఏర్పాటు చేయడం కంచిపరమేశ్వరరెడ్డిగొప్పతనమన్నారు. రోజుకు 700-800 మంది ఆకలి తీర్చడం ఎంతో మంచి విషయమని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, పార్టీ జిల్లా కమిటీ కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, వైసీపీ ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసి యున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామిని మాజీ మంత్రి వర్యులు వెంకటగిరి నియేజకవర్గ శాసన సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి శనివారంప్రత్యేకపూజలు కార్యక్రమాలు నిర్వ హించి స్వామి వారి ఆశీస్సులు పొందినారు.

చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

విశాలాంధ్ర - మనుబోలు: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఏడవ అదనపు జడ్జి సుల్తాన్ బేగం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన మనుబోలు ఎంపీడీవో కార్యాలయంలో నేనా విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను ఇంటి వద్దనే పరిష్కరించుకోవాలని కోర్టులు చుట్టూ పోలీస్ స్టేషన్లో తిరిగి సమయ వృధా చేయకూడదని సూచించారు. ముఖ్యంగా ప్రాంసరీ నోట్లు డాక్యుమెంట్లు చెక్కుల మీద సంతకాలు పెట్టేటప్పుడు జాగ్రత్తలు వహించాలని కోరారు. తమ శాఖలో పని భారం పెరిగిందని ఈ చిన్న చిన్న సమస్యలు ఇంటి వద్దనే పరిష్కరించుకుంటే పని భారం తగ్గుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాల పైన అవగాహన చేసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శివకృష్ణ,ఎస్సైఅజయ్‌కుమార్,అరవపర్వతయ్య,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షుడిని సన్మానించిన మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర - ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని సీతారాంపురం మండలం మారం రెడ్డి పల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్యను శనివారం మాజీ ఎంపీపీ ,మాజీ సొసైటీ చైర్మన్ యైన కల్లూరి జనార్ధన్ రెడ్డి సన్మానించారు. ఆయన తొలుత రామిశెట్టి తిరుపతయ్యకు పూలమా లవేసి ,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కల్లూరు జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతన చైర్మన్ గా ఎన్నికైన రామశెట్టి తిరుపతయ్య సొసైటీ అభివృద్ధి ధ్యేయంగా, అంకితభావంతో పనిచేస్తూ రైతు సంక్షేమానికి పాటుపడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొసైటీల ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్నారని తెలిపారు. సహకార సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ రుణాలు, పంట రుణాలు, బంగారు ఆభరణములపై రుణాలు వంటి వాటిని అందిస్తునారని రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా సొసైటీ సిబ్బంది తోపాటు, యాజమాన్య కమిటీ కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బాలాయపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటరెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు గాజులపల్లి రామ్మోహన్ రెడ్డి, తిరుమలరెడ్డి ,పాలకొలను వెంకటరెడ్డి ,పానెం చంద్రమౌళి జనార్దన్ ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో విక్కిరాలపేట రోడ్డులోని పుచ్చలపల్లి సుంద రయ్య నగర్‌లో మదర్ థెరిసా జయంతి వేడుకలు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ రోగులకు, అనాధలకు, వృద్ధులకు సేవలు అందించిన మాతృమూర్తి మదర్ థెరిసా అని కొనియాడారు. అనంతరం దాతల సహకా రంతో వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైత్రేష్, చరణ్ తేజ పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన కాకర్ల సురేష్

విశాలాంధ్ర - ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలం చంద్రపడియ గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ చంద్రబడియ గ్రామంలో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి అక్కడి సదుపాయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని పలువుని స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు ఆర్థిక సాయం అందజేశారు గ్రామానికి చెందిన గంగ పట్ల వెంగయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకున్న సురేష్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న గంగ పట్ల శాంతమ్మకు 5 వేలు కంటి సమస్యతో బాధపడుతున్న పల్లా నాగార్జున కు 5 వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు బుక్కాపురం గ్రామంలో లో ఫిట్స్ సమస్యతో బాధపడుతున్న జ్యోతి మనస్వికి 5 వేల ఆర్థిక సాయం అందజేశారు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం వింజమూరు లో నిర్వహిస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ మహిళా స్వయం శక్తి ఉచిత శిక్షణా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు అక్కడి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మన్యం మధు వేమూరి దొరస్వామి నాయుడు కొంపల్లి వెంకట నారాయణ బిల్లుపాటి వెంకయ్య మేదరమెట్ల మహేష్ పుల్ల పుల్లయ్య నారాయణ వేమూరి పెద్ద మస్తానయ్య మక్కిని తిరుపతయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి: పల్లాల శ్రీనివాసులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : గత మూడుదశాబ్దాలుగాఎస్సీ వర్గీకరణ కోసంమాదిగలు పోరాటంచేస్తున్నారని కేంద్రప్రభుత్వంఇప్పుడైనాఎస్సీవర్గీకరణ చేపట్టాలని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి సంక్షేమం కోసం మన ఎమ్మార్పీఎస్ ను స్థాపించామన్నారు నెల్లూరు జిల్లాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ భవనానికి స్థలాన్ని కేటాయించి వెంటనే భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు మాదిగలకు సంబంధించి ప్రత్యేకంగా మాదిగల కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు డప్పు కళాకారులు ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకునేందుకు 5000 పింఛను మంజూరు చేయాలన్నారు. మాదిగల అభివృద్ధి, తమ డిమాండ్లకు ఏ పార్టీ అయితే మద్దతిస్తుందో తాము ఆ పార్టీకి అండగా నిలుస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులూరి శ్రీనివాసులు మాట్లాడుతూ మాదిగ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పలాల సునీత, నేతలు పైడి పాటి వెంకటేశ్వర్లు, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కాకులూరి శ్రీనయ్య, పసుపులేటి పెంచల నరసయ్య, శ్యామల, సుధాకర్, పొదలకూరు మండలఅధ్యక్షుడు ఏడుకొండలు, తులసమ్మ, సునీల్,పెద్దవరం పెంచలయ్య సుధాకం పాల్గొన్నారు.

అరుణాచలం గిరిప్రదక్షిణకు ప్రత్యేక బస్సు



విశాలాంధ్ర - కావలి : పట్టణ పరిసర ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణ చలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నామని, రద్దీ ఎక్కువగా ఉంటే మరో బస్సును కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ బస్సులు ఆగష్టు 30వ తేది ఉదయం 8గంటలకు కావలిలో బయలుదేరి రాత్రికి అరుణాచలం చేరుతాయని, గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి బయలుదేరి ఆగష్టు 31తేదీ సాయంత్రానికి కావలికి వస్తాయని అన్నారు. ఈ సర్వీసులకు సీట్ రిజర్వేషన్ చేయడం ప్రారంభించామని, కావున గిరిప్రదక్షణకు వెళ్ళు కావలి ప్రాంత ప్రజలు, భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని డియం శ్రీనివాసులు కోరారు.

నేటి యువతకు మదర్ థెరిస్సా స్ఫూర్తి ప్రదాత

విశాలాంధ్ర - కావలి: నేటి యువతకు మదర్ థెరిస్సా స్ఫూర్తి ప్రదాత అని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు పేర్కొన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం పరిమిళించిన మహోన్నత సేవా మూర్తి, భారతరత్న అవార్డు గ్రహీత మదర్ థెరిసా ని ఆమె జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని తెలియ జేశారు. ఎంతో మంది పేదల కష్టాలను తన కష్టంగా భావించి వారిని ఆదుకొని ప్రపంచానికి తన సేవ తత్పరతను చాటి చెప్పిన మానవియ స్త్రీ మూర్తి, నోబెల్ బహుమతి గ్రహీత, సేవా కార్యక్రమాల మార్గదర్శి మదర్ థెరిస్సా అని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి రావు మాట్లాడుతూ మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చూపిన సేవా మార్గాన్ని ప్రతి విద్యార్థి అనుసరించి తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ, సమాజంలోని పేదలను, అనాథలను ఆదుకొనే సహృదయాన్ని కలిగి సమాజ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, సుజల, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సీసాలను ధ్వంసం చేసిన సెబ్ అధికారులు

విశాలాంధ్ర - కావలి : స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుకున్న మద్యం, నాటు సారా ను శనివారం స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులు ధ్వంసం చేశారు. నెల్లూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరు నాటు సారా కేసులలోని 92.920 లీటర్ల నాటు సారాను, అక్రమంగా మద్యం కలిగి ఉన్న 11 కేసులలో సుంకం చెల్లించిన (డిపిఎల్) 156 మద్యం సీసాలలోని 28.080 లీటర్ల మద్యం ను, సుంకం చెల్లించని ఇతర రాష్టానికి చెందిన (ఎన్ డిపిఎల్) ఒక కేసులోని 13 మద్యం సీసాలలోని 9.750 లీటర్ల మద్యం ను కావలి మునిసిపాలిటీ పరిధి లోని ముసునూరు గ్రామానికి పడమర దిక్కున, రైల్వే ట్రాక్ సమీపములోని చెరువు ప్రక్కన గల ప్రభుత్వ పోరంబోకు స్థలములో మధ్యవర్తుల సమక్షంలో నాటుసారా, మద్యంను పారబోసి, మద్యం కలిగిన సీసాలను, క్యానులను పూర్తిగా పగలగొట్టి నశింప చేశారు.